## క్యాలండర్‌ను ఆవిష్కరించిన రెవెన్యూశాఖ మంత్రి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 3, ప్రభాతవార్త** టిజిఓస్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ యూనియన్ 2024నూతన క్యాలండర్‌ను రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆ తరువాత మంత్రి కొండ సురేఖ చేత క్యాలండర్‌ను ఆవిష్కంప జేశారు. ఆ తరువాత సిసిఎల్ఆర్ నవీన్‌మిట్టల్‌ను టిజిఓస్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నరహరిరావు, ప్రధాన కార్యదర్శి ఎం.రాంచందర్‌లు మర్యాద పూర్వకంగ కలిశారు. బుధవారం యూనియన్ నాయ కులు వారిని ఛాంబర్‌లలో కలిసి మంత్రుల చేత క్యాలండర్‌ను ఆవిష్కరింపజేశారు. రాష్ట్ర ఆ యూని యన్ అధ్యక్షులు ఎస్.నరహరిరావు,ప్రధాన కార్యదర్శి ఎం.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పాల్గొన్న యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## వేర్వేరు మండలాల్లో ఇద్దరు ఆత్మహత్య

**షాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** కుటుంబ తగాదాలతో ఉరివేసుకున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన షాబాద్ మండల పరిధిలోని అంతారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. అంతారంకు చెందిన జటా మహేష్(38) కుటుంబ తగాదాతో తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య సునీత నలుగురు పిల్లలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

**ఆర్థిక ఇబ్బందులుతో : జిల్లెడు చౌదరిగూడ, జనవరి 3,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారంకు చెందిన బొమ్మగళ్ల నర్సింహులు(30) డిసెంబర్ 31న ఆర్థిక ఇబ్బందులు తాళలేక గుర్తు తెలియని విషము మందు తాగి ఆత్మహాత్యకు పాల్పడాడు. విషయం తెలుసుకున్న కు టుంబ పభ్యులు నర్సింహులును చికిత్స నిమ్మిత్తం హైదరాబాద్‌లోని ఉస్మా నియా ధవాఖనకు తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతు బుదవారం మృతి చెందాడు, నర్సింహులు భర్య శివనీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సక్రం తెలిపారు.



మండల కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన టియుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం

## జీవో317 పై పునఃసమీక్షించాలి

### స్పీకర్‌కు వినతి పత్రం అందజేసిన టియుటిఎఫ్

**బంట్వారం, జనవరి 3 (ప్రభాతవార్త):** గత ప్రభుత్వ హయాంలో తెచ్చిన జీవో317 న ు పునసమీక్షించి, సర్వీస్ రూల్స్ న ు వెంటనే పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని మండల కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు టియుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులకు ఎంతో అన్యాయం జరిగిందని, దశబ్ద కాలంగా ఉపాధ్యాయ సర్వీస్ నిబంధనలపై ప్రభుత్వం శీతక న్ను వేసిందని వాపోయారు. ఉపాధ్యాయులకు ఎలాంటి న్యాయం చేయకుండా ఆత్మగౌరవం ఇవ్వలేక ప్రభుత్వం కాలం వెళ్లదీసిందని చెప్పారు. ప్రస్తుతం ప్రజల ప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలకు సాన ుకూలంగా స్పందించి, పరిష్కరించాలని వారు కోరారు వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ పరిష్కరించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు. ఇవే కాక ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, ఉమ్మడి జిల్లాల జోనల్ విధానాన్ని కొనసాగించాలని కోరారు ఉపాధ్యా యుల డిఏ బకాయిల ు ప్రకటించి పిఆర్సి కమిటీ సంమిక్షించి ఐఆర్ 10% గా పునఃసమక్షించాలన్నారు ప్రతి పాఠశాలలో కనీసం మౌలిక వసతులు కల్పించి విద్యా విధానాన్ని బలపర చాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించాలని పేర్కొన్నారు. టైమింగ్స్ స్కేల్ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలని స్పీకర్‌కు అందజేసినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు మండల అధ్యక్షులు బి సుదర్శన్ ప్రధాన కార్యదర్శి జే వెంకటే ష్ ప్రసాద్ ఉపాధ్యాయులు దీపక్ శ్రీనివాస్ శారద బందేయ రామచంద్రయ్య ప్రకాష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగ ఐదవ రోజు అందిన ప్రజాపాలన దరఖాస్తులు 5,37,788

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 3, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ప్రజాపాలనలో బుధవారం వరకు (ఐదురోజులలో) ధరఖాస్తులు 5,37,788 ప్రజల నుంచి ధరఖాస్తులు అందినట్లు సంబంధిత జిల్లా అధికారులు పేర్కొన్నారు. గ్రామపంచాయతీల్లో 37,639, మున్సిపాల్టీలలో 1,35,715, జిల్లాలోని జిహెచ్ఎంసి పరిధిలో 3,64,434 మంది ధరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. బుధవారం రోజు మాత్రం వీటిలో గ్రామపంచాయతీలలో 10,777ధరఖాస్తులు, మున్సిపాల్టీల్లో 16,899 ధరఖాస్తులు, జిహెచ్ఎంసి పరిధిలో 54,342ధరఖాస్తులు మొత్తం 82,018ధరఖాస్తులు అందినట్లు అధికారులు పేర్కొన్నారు.

## హిమయత్‌నగర్ గ్రామ పరిధిలో



హిమయత్‌నగర్ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 145లో చేపట్టిన అక్రమ కట్టడాలను కూల్చివేసిన గ్రామ పంచాయతీ అధికారులు

## అక్రమ కట్టడాల కూల్చివేత

**మొయినాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలం హిమయత్‌నగర్ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 145లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న అక్రమ కట్టడాలను హిమయాత్‌నగర్ గ్రామ పంచాయతీ అధికారులు బుధవారం కూల్చివేశారు. మాగంటి వజ్రినాథ్ అనే వ్యక్తికి చెందిన ఈ భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని అందిన సమాచారం మేరకు గ్రామ పంచాయతీ అధికారులు ఈ అక్రమ కట్టడాలను జెబిసిల సహాయంతో నేల మట్టం చేశారు. 111 జివో నిబంధనలకు విరుద్దంగా అక్రమ కట్టడాలు నిర్వహిస్తున్నందున పంచాయతీ అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. కొందరు పహిల్వాన్ల సహాయంతో అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నట్లు సమాచారం అందడంతో గ్రామ పంచాయతీ అధికారులు వెంకట్ సంఘటన స్థలానికి చేరుకుని అక్రమ నిర్మాణాలను అడ్డుకుని కూల్చి వేశారు. గత ప్రభుత్వ పెద్దలతో చేతులు కలిపిన కొందరు ఈ భూమిని కబ్జా చేసి లే ఔట్లు వేసి, రోడ్లు వేసి అమ్మకానికి పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను ఎక్కడికక్కడే నిలిపివేయాలని, లేదంటే ఇష్టానుసారంగా నిర్మాణాలు చేసి పచ్చని పల్లెలను మంచి వాతావరణానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు. పచ్చని వాతావరణం దెబ్బతినడమే కాకుండా పర్యావరణం కూడా దెబ్బతింటోందని అన్నారు. కాగా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని, పర్యావరణాన్ని పాడు చేసే విధంగా, నిబంధనలను అతిక్ర

# ఎంపీ అభ్యర్థిగా చల్లా పేరు ఖరారు..!



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చల్లా వంశీచంద్‌రెడ్డి

### మహబుబ్‌నగర్ ఎంపి అభ్యర్థిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే

### స్థానిక ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలలో సమావేశం

**రంగారెడ్డి ప్రతినిధి, హైదరాబాద్, జనవరి03, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ దాదాపుగా ఖరారు చేసినట్లేనని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ఉమ్మడి మహబుబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు స్థానాలకు గాను అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. దీనికి తోడుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఈ పార్లమెంటు వాసి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో పార్టీ శ్రేణులలో మంచి జోష్ నెలకొంది. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు ఏఐసీసీ నేత చల్లా వంశీచంద్‌రెడ్డికి అవకాశం ఉన్నప్పటికిని పార్టీ ప్రయోజననాలను దృష్టిలో ఉంచుకొని అప్పటీ మహబుబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి పార్టీలోకి తీసుకునిపోటీ చేసే అవకాశం ఇవ్వడంతో పాటు,ఆయన గెలుపులో తన వంతు పాత్ర పోషించారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయాలన్న తలంపుతో ఉన్న వంశీచంద్‌రెడ్డికి అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. వంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అధిష్టానానికి అమ్మిన వ్యక్తిగా పేరు ఉంది. రాహుల్‌గాంధికి అత్యంత సన్నితులలో వంశీచంద్‌రెడ్డి ఒక్కరుగా ఉన్నారు. ఆయన ఎంబిబిఎస్ విద్యార్థిగా ఉన్నప్పుడు తోటి వైద్యులతో కలిసి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు సేవ చేయాలనే కోరికతో సపోర్ట్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. వంశీచంద్‌రెడ్డి ఎన్ఎస్‌యుఐ కార్యకర్తగా చేరిన తర్వత అంచలంచెలుగా ఎదిగినేతగా పేరుంది. రాష్ట్రలోని అన్ని మెడికల్ కాలేజీలకు ఇన్‌చార్జిగా పని చేశారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులుగా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా కల్వకుర్తి శాసన సభ్యులు పని చేసన అనుభవం వంశీచంద్‌రెడ్డికి ఉంది. 2014 అసెంబ్లీ ఎన్నికలలో వంశీ గెలుపు ఒక సంచలనంగా మారింది. 2018 ఎన్నికలలో ఓటమి చెందడంతో ఢిల్లీ రాజకీయాలకు దగ్గరయ్యారు. అధిష్టానంలో కీలక బాధ్యతలు నిర్వహింస్తున్నారు. ఏఐసీసీ కార్యదర్శిగా, కాంగ్రెస్ పార్టీ అతి ఉన్నత కమిటీ సిబ్లూసి ప్రత్యేక అహ్వానితులుగా ఉన్న వంశీచంద్‌రెడ్డి 2019 పార్లమెంట్ ఎన్నికలల్లో మహబుబ్‌నగర్ నుండి పోటి చేశారు. దీంతో 2024 పార్లమెంటు ఎన్నికలలో తన సత్తచాటలని చూస్తున్నారు.

అయితే మహబుబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇట్టీవల నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భగా పలు అసెంబ్లీ నియోజకవర్గాలలో వంశీచంద్‌రెడ్డి పేరుమీదుగా ఫ్లెక్సీలు వెలిశాయి. దీంతో వచ్చే పార్లమెంట్ ఉన్నికలలో పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. 2019 ఎన్నికలలో పోటీ చేసి మూడో స్థానంలో నిలిచిన వంశీచంద్‌రెడ్డి ఈసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అన్ని నియోజకవర్గలలో గెలిచిఉడడం, ముఖ్యమంత్రి సోంత నియోజకవర్గం కొండంగల్ మహబుబ్‌నగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న కారణంగా తనగెలుపు పై ధీమాతో పోటీలో ఉండడానికి సన్నద్దం అవుతున్నారు.

# చెంచుల అభివృద్ధికి ప్రత్యేక కృషి : కలెక్టర్

**పెద్దేముల్, జనవరి 3, ప్రభాతవార్త:** గిరిజన తెగల జీవితాలను మెరుగుపరిచేందుకే పిఎం జన్మాన్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయన్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం చైతన్యనగర్‌లో పిఎం జన్మాన్ పథకం కింద పొందవలసిన సౌకర్యాలపై చెంచు కుటుంబాలతో సమావేశాన్ని నిర్వహించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గిరిజన కుటుంబం తమకు కావాలసిన మౌళిక సదుపాయాలను పిఎం జన్మాన్ ద్వారా పొందాలన్నారు. ప్రదానమంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ అభియాన్ (పిఎం జన్మాన్) ద్వారా 11 రకాల ముఖ్యమైన సౌకర్యాలను పొందవచ్చని అన్నారు. జిల్లాలోని 22 ఆవాసాలలో 776 కుటుంబాలకు ఈ పథకం ద్వారా సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. మొదటి ప్రాధాన్యతగా వ్యక్తిగత సౌకర్యాలు పొందేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. పిఎం జన్మాన్ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సౌకర్యాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలనిఆదేశించారు. గ్రామంలో ఇప్పటికి విద్యుత్ కనెక్షన్, మంచినీటి కనెక్షన్, పంట రుణాలు పొందని వారి జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. అర్హులైన రైతులందరికి కిసాన్ క్రెడిట్ కార్డు పొందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 2005 డిసెంబరు కంటె ముందు పోడు భూములుసాగు చేసుకున్న వారి జాబితాలను సిద్ధం చేయాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఆదార్‌కార్డు లేని వారిని గుర్తించి ఆధార్ ప్రక్రియను ప్రారంభించాలని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించాలని డిఎంహెచ్ఓకు ఆదేశించారు. మిషన్ భగిరథ ద్వారా మంచినీటి సౌకార్యర్థం కనెక్షన్ ఇవ్వాలని, ఎక్కడైన మరమ్మత్తులు ఉంటే వాటిని సరిచేయాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు చెంచులకు అందేలా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.లలిత, గిరిజన అభివృద్ధి అధికారి కోటాజీ, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిఈఓ రేణుక దేవి, డిడబ్లుఓ లలిత కుమారి, డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, మిషన్ భగరిథ ఇఇ బాబు, శ్రీనివాస్,మండల తహసిల్దార్ కిషన్, యంపిడిఓ లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.



చైతన్యనగర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయన్‌రెడ్డి

**ఆరు గ్యారెంటి పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలి**

ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారేంటి పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయన్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం బుద్దారంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా నారాయన్‌రెడ్డి మాట్లాడుతూప్రభుత్వం ప్రకటించిన పథకాలను అర్హులందరికి అందేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి, యంపిడిఓ లక్ష్మప్ప, సర్పంచ్ రెగొండి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రూ.3000 కోట్లతో వికారాబాద్ అభివృద్ధి

### త్వరలోనే ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తాం

### ప్రజాపాలన గ్రామసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**బంట్వారం, జనవరి 3 (ప్రభాతవార్త):** వికారాబాద్ జిల్లాతో పాటు నియోజకవర్గాన్ని రూ 3000 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తామని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు రొంపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభల ు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాన ు సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి చేసేందుకు సుముఖంగా ఉన్నాడని అదేవిధంగా వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు 3000 కోట్ల ు వెచించనున్నామని తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, ఇతర జిల్లా కేంద్రాన్ని అనుసంధానం చేసే రోడ్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు. అదే స్థాయిలో విద్య ఉద్యోగాల్లో నే కాక మానవ అభివృద్ధి ఆర్థిక అంశాల పైన నిధుల ు వెచ్చించి అభివృద్ధి చేస్తామ న్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 14 నియో జకవర్గాల్లో అన్నింటిని అభివృద్ధి చేయడంలో తామెల్ల ప్పుడు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అయితే గత ప్రభుత్వ హాయంలో రాష్ట్ర మొత్తం అప్పుల మయమైందన్నారు. ప్రస్తుతం ఆర్థిక లోటున ు అదిగమిస్తు, అప్పులను పూడ్చుతూ అభివృద్ధి సంక్షేమ పథకాల ు అమలుపరుస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో చిట్టచివరి నిరుపేదలకు సైతం సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన 24 గంటల్లోనే రెండు హామీల ు అమలుపరచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కె దక్కిందన్నారు. ఇచ్చిన మరిన్ని హామీలన ు త్వరలో అమలు చేసెందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నేటి ఈ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకునేవారు తమ పూర్తి వివరాల ు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డు లేని వారు ప్రత్యేకమైన దరఖాస్తు ు చేయాలని చెప్పారు. తెల్ల రేషన్ కార్డు లేనప్పటికీ ప్రభుత్వ పథకాల ు అందించెందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. అనంతరం కోటపల్లి బంట్వారం మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులన ు ఆయన అందజేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతొ సమావేశమైనారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావణ్య ఎంపీపీ ప్రభాకర్, ఎంపిటిసి పద్మ, జడ్పిటిసి సంతోష, ఆర్డీవో విజయ్ కుమారి, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, కోట్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వివిద గ్రామాల సర్పంచ్‌లు ఉమాదేవి, నరసింహారెడ్డి, నర్సింలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీ వెంకటేశం, నాయకులు పీ యాదగిరి, ఆలంపల్లి శ్రీనివాస్, పంది వెంకటయ్య, ఈడ్గీ రవిగౌడ్ రంగారెడ్డి, శాకం నర్సిములు పాల్గొన్నారు.

## రైస్ మిల్ అనుమతులు వెంటనే రద్దు చేయండి

**ఇబ్రహీంపట్నం, జనవరి 3, ప్రభాతవార్త:** ఎలిమినేడు గ్రామ శివారులో గోదాములు నిర్మాణం పేరుతో రైస్ మిల్లు నిర్మిస్తున్నారని వెంటనే నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని ఎలిమినేడు, కప్పపహడ్ గ్రామల రైతులు, ఎంపిపి కృపేష్‌తో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు వినతీపత్రాన్ని అందజేశారు. గోదాము పేరుతో రైస్ మిల్లు నిర్మాణం తగదని ఎలిమినేడు, కప్పపహడ్ గ్రామల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి కృపేష్,బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ మాట్లాడుతూ..అటవి, చెరువు పక్కనే రైస్ మిల్లు నిర్మాణానికి ఎలా అనుమతులు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. రైస్ మిల్లుతో భవిష్యత్‌లో కాలుష్యం ఏర్పడి తీవ్ర పంటనష్టం, ప్రజలు అనారోగ్యనికి గురవుతారని అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే అనుమతులు రద్దుచేయాలని డిమాండ్ చేసారు. గోదాములు నిర్మాణం అని చెప్పి రైస్ మిల్లు నిర్మాణం చేపడుతున్న యాజమాన్యంపై అధికారులు వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఏనుగు భరత్ రెడ్డి, కప్పపహడ్ సర్పంచ్ సామల హంమ్మయాదగిరి రెడ్డి, ఉపసర్పచ్ మునీర్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, జలందర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.



జిల్లా అదనపు కలెక్టర్ వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

**ఇబ్రహీంపట్నం, జనవరి 3, ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీతో పాటు కప్పపహడ్, ముకునూర్ గ్రామ సభలను సందర్శించారు. ఆర్హులైన ప్రతి ఒక్కరు ప్రజాపాలనలో అభయహస్తం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రజాల పాలనలో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణను అమే పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం దరఖాస్తులు అందుబాటులో ఉంచి, దరఖాస్తులు నింపేందుకు వాలింటర్లు, సిబ్బంది ప్రజలకు సహకరిస్తున్నారా..? లేదా..? అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ప్రజలు ఎక్కువగా ఏ పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు లేనివారు కూడ దరఖాస్తు చేసుకొవచ్చని అమే ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఏనుగు భరత్ రెడ్డి, కప్పపహడ్ సర్పంచ్ సామల హంమ్మయాదగిరి రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సి పల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మెన్ అకుల యాదగిరి, కౌన్సిలర్లు నీల శ్వేత, కప్పపహడ్ ఉపసర్పచ్ మునీర్, నాయకులు సామల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర సాగర్ తదితరులున్నారు.

## ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో ధరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు

**మేడ్చల్, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రతి ధరఖాస్తుదారుడి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి ధరఖాస్తుకు రిసిప్ట్ అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్, ఎల్లంపేట్ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు అందించే ప్రతి ధరఖాస్తుకు రసీదు అందించాలని, ధరఖాస్తు ఫారంలో ఏ ఏ పథకాలకు ధరఖాస్తు చేశారనే వివరాలను రసీదు ఫారంలో టిక్ పెట్టారో అధికారులకు సూచించారు. కేంద్రాలని వచ్చిన ప్రతి ధరఖాస్తుదారుడి ఫారం తీసుకునే వరకు అధికారులు ఉంటారని, ఈ నెల 6వ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, తహసీల్దార్ శైలజ, సర్పంచ్‌లు గీత భాగ్యరెడ్డి, వెన్నెల రామకృష్ణుడు, వివిద శాఖ అధికా రులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమం కోసమే ప్రజాపాలన

### ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి



వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, జనవరి 3, ప్రభాతవార్త :** నిరుపేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేయడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి తెలిపారు. బుధవారం తాండూరు మండల పరిధిలోని వివిద గ్రామాలలో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు వివిద అభివృద్ది పనులకు శంకుస్థాపనలు చేశారు. తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించారు. అదేవిదంగా కోత్లాపూర్, కోట్‌బాస్పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయా గ్రామాలలో నేతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసేందకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేపట్టిన రోజే ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలపై సంతకం పెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో, మున్సిపాల్టీల్లోనూ ప్రజా పాలనలో దరఖాస్తుల వెల్లువ

**శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ధరఖాస్తులు సమర్పిస్తున్నారు. గ్రామాల్లో, మున్సిపాల్టీలోనూ ప్రజాపాలన కార్యక్రమాలు జనాలతో జాతరను తలపిస్తున్నాయి. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామపంచాయతీల వద్ద, మున్సిపల్‌లోని వార్డుల వద్ద కౌంటర్ల ధరఖాస్తులు సమర్పించేందుకు జనాలు పెద్ద ఎత్తున విచ్చేయటం జరిగింది. బుధవారం శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, మజీద్‌పూర్ గ్రామాల్లో, మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, అనంతారం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించి అధికారులు ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు.



సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని అమె విగ్రహానికి పూల మాలలువేసి నివాళుర్పిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత కడమంచి నారాయణదాస్

## సావిత్రి బాయిపూలే ఆశయాలను కొనసాగించుదాం

**-డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత నారాయణదాస్**

**చేవెళ్ళ, జనవరి 3, ప్రభాతవార్త :** సామాజిక విప్లవ మూర్తి సావిత్రి బాయి పూలేఅశయాలను కోసం నిరతంతరం పనిచేస్తామని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహిత కడమంచి నారాయణదాస్ అన్నారు. బుదవారం చేవెళ్ల జిల్లా పరిషత్ బాలికల పాఠశాల అవరణలో సావిత్రి బాయి పూలే 193 జయంతిని పురస్కరించుకుని అమె విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహిత కడమంచి నారాయణదాస్ మాట్లాడుతూ దేశంలో మెజార్టీ ప్రజలకు సకల హక్కులు నిషేధం, ద్వితీయ శ్రేణి పౌరురాలుగా అణిచివేతకు గురైన ఓ మహిళ నాగరికపు సమాజాన్ని నిర్మించినడానికి నానా కష్టాలు అవమానాలు భరించిందని, మనుషులు అందరూ సమానులేనని చాటడానికి తన జీవితంను దారదాత్తం చేసిన మహోన్నత మూర్తి అన్నారు. అమె ఆశయాలు నిరంతరం కొనసాగించే విధంగా పోరాడుతామన్నారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తుల చెంతకు అయోధ్య రాముని అంక్షితలు



అక్షింతలకు మంగళహారతి పడుతున్న భక్తురాలు కోట్ల సునీత

**ఆమనగల్లు, జనవరి03, ప్రభాతవార్త:** అయోధ్య రాముల వారి పవిత్రమైన అక్షింతలు భక్తుల చెంతకు చేరుతున్నాయి. హిందూ సంఘాల నేతలు, శ్రీరాముని భక్త బృంధం ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను భక్తులకు పంపిణి చేస్తున్నారు. మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ఉదయ్‌నగర్ కాలనీలోని నల్లాలబావి ప్రాంతంలో బుధవారం కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్, దొంతు సత్యనారాయణ, నారాయణగౌడ్,చలిచీమల పెంటయ్య, మనోహర్‌లు ఇంటింటికి తిరుగుతూ అంక్షిత లు పంపిణి చేశారు. గుర్రం రాజు, తల్లోజు శ్రీను, తల్లోజు అశోక్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## మొక్కవోని దీక్షతో ముందడుగు వేస్తూ..

**కరుడు గట్టిన కాంగ్రెస్ వాది.. అలుపెరుగని బాటసారి**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డి**



**నందిగామ, జనవరి 3 ప్రభాతవార్త :** నందిగామ మండలానికి చెందిన కార్మిక నేత రైతు నాయకుడు కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా పేరున్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీకి కృషి చేస్తూ అందరి మన్నలను అందుకుంటున్నారు. పువ్వు పుట్టగానే పరిమలిస్తుందన్న చందనంగా రాజకీయాల్లో అంచలంచలుగా ఎదుగుతూ ఉమ్మడి మండలాల్లో ఐఎన్టీయుసి కార్మిక నేతగా కాంగ్రెస్ వాధిగా ఎదిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వారిలో రాంరెడ్డి ముందువరుసలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏ కార్యక్రమం చేపట్టిన ముందుండి విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు.

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం ..**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపుకోసం అవిశ్రాంతంగా భగీరథ ప్రయత్నం చేసి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిగా భావించి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లెల్ల రాంరెడ్డి సేవలను గురించి రాష్ట్ర కాంగ్రెస్ హైకమాండ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు రాంరెడ్డి సేవలను మరింత వినియోగించుకునేలా నామినేటేడ్ పదవి కట్టబెట్టాలని మండల ప్రజలు ఆశీస్తున్నారు.

## అన్నదాన ప్రభువులే శరణమయ్యప్ప

**-సేవా మూర్తిని సన్మానించిన అయ్యప్ప స్వాములు**



అయ్యప్పలకు అన్నదానం చేసిన అన్నదాన ప్రభు బి.రాజు ముదిరాజ్‌ను సన్మానించిన దృశ్యం

**నందిగామ జనవరి3,ప్రభాతవార్త :** కఠిన ఉపవాస దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి ముక్తిని పొందారు.రంగాపూర్ గ్రామానికి చెందిన జాకారం లక్ష్మణ్,నవపేట్ రాజశేకర్ గౌడ్ ఆధ్వర్యంలో శబరిమల యాత్రలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటిగడ్డ తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గురుస్వామి జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ సొంత ఖర్చులతో స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఇదిలా ఉంటే 18సార్లు అయ్యప్ప మాల వేసి శబరిమలై వెళుతున్న గురుస్వామి జింకల నాగేందర్ దైవ దర్శనం ప్రశాంతంగా సాగాలని అయ్యప్పను కోరుకున్నారు.ఇదిలా ఉండగా నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు రాజు ముదిరాజ్,అయ్యప్ప స్వాములకు 41రోజుల పాటు హనుమాన్ దేవాలయంలో అన్నదానం నిర్వహించినందుకు ఆయనను మేకగూడ అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు. గురుస్వామిలు గోపాల్,మేక్కం రాజు,డాక్టర్ జంగయ్య, శేఖర్,రమేష్,తదితరులు ఉన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కసిరెడ్డి



ఇబ్రహింపల్లిలో లబ్దిదారుల నుండి దఖాస్తులు స్వీకరిస్తున్న ఇబ్రహింపల్లి సర్పంచ్ ఎన్ను మంజూల జంగారెడ్డి, తహసీల్దార్ క్రిష్ణ



రాంపూర్ గ్రామంలో ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ లక్ష్మినారాయణ



రాంనుంతలలో ప్రజాపాలనలో పాల్గొన్న సర్పంచ్ సోన శ్రీనునాయక్

# అర్హులకే ఆరు గ్యారంటీలు

## కొనసాగుతున్న ప్రజాపాలన.. దరఖాస్తుల స్వీకరణ

**మాడ్గుల,జవనరి03,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన కొనసాగిస్తుందని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.బుధవారం మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా సుద్దపల్లిలో ప్రభుత్వం ప్రవేశ పెట్టి ఆరు గ్యారంటిల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాడ్గుల మండల కేంద్రాంలోని రైతువేదికలో ఇట్టివల మంజురైనా కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి,నాయకులు భట్టు కిషన్‌రెడ్డి,టిపిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి,సుద్దపల్లి సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్,కలకొండ సర్పంచ్ రవిందర్‌రెడ్డి,తహశీల్దార్ నిరంజన్‌రావు,డిప్యూటి తహశీల్దార్ రాజశేకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ళలో..**

**చేవెళ్ళ, జనవరి 3, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరు అభయహస్తంకు దరఖాస్తులు చేసుకోవాలని నాంచేరి సర్పంచ్ కొత్తపల్లి సక్కుబాయి అమరేందర్ గౌడ్ సూచించారు. బుధవారం నాంచేరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అభయహస్తం ఐదు గ్యారంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరించారు.నాంచేరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాంచేరి సర్పంచ్ కొత్తపల్లి సక్కుబాయి అమరేందర్ గౌడ్ అద్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. అనంతరం అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఉప సర్పంచ్ మధు,టీంలీడర్ ఎంపిఓ విఠలేశ్వర్‌జీ, ఎఈ జాని మొయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఎంఎల్‌హెచ్ బాలక్రిష్ణ, అంగన్ వాడి టీచర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహింపల్లి సర్పంచ్ మంజుల ఆధ్వర్యంల్లో..**

**చేవెళ్ళ, జనవరి 3, ప్రభాతవార్త:** అవినీతికి అస్కారం లేకుండా గ్రామ సభల్లోనే అర్హులైన లబ్దిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని ఇబ్రహింపల్లి సర్పంచ్ ఎన్ను మంజూల జంగారెడ్డి వెల్లడించారు. బుదవారం ఇబ్రహింపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్బంగా ఇబ్రహింపల్లి సర్పంచ్ ఎన్ను మంజూల జంగారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జనవరి 6వతేది వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా, మాజీ సర్పంచ్ జంగారెడ్డి, అంగన్‌వాడి టీచర్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

**కోట్‌పల్లిలో..**

**కోట్‌పల్లి,జనవరి 03, ప్రభాతవార్త;** కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల కోరకు ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్, ఎన్నారం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన ఆరు గ్యారెంటీల దరఖాస్తులు అధికారులు స్వీకరించారు.ఏవరైతే దరఖాస్తులు చేసుకోకుంటే మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ఈనెల 6 తేది వరకు చేసుకోవచ్చాన్నారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ. ఆర్హులైన ప్రతి కుటుంబం ప్రజా పాల నలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ లక్ష్మి నారాయణ, గ్రామ సర్పంచు అనిత, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మాధవ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు,

**ఆమనగల్లులో..**

**ఆమనగల్లు, జనవరి03, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీ స్కీంల పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించాలని రాంనుంతల సర్పంచ్ సోనశ్రీను నాయక్ అన్నారు. నిరక్ష్యరాసులైన దరఖాస్తుదారులు కొంత అయోమయానికి గురౌతున్నారని, అధికారులు ప్రత్యేక చొరవ చూపి వారికి పూర్తి అవగాహన కల్పించాలని సర్పంచ్ గ్రామసభలో సూచించారు. బుధవారం ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఎంపిటీసీ సరితపంతునాయక్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఎంపీడీఓ ఫా రూఖ్‌హుస్సేన్, ఎంపిఓ శ్రీలత, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజాపాలనలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వార్డు సభ్యులు కృష్ణ, కమలి, పద్మ తదితరులు ఉన్నారు.

**కందుకూరులో..**

**కందుకూరు, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన అభయహస్త కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు అర్డీఓ సూరజ్ కుమార్ సూచించారు. బుదవారం ఐవరోజు కార్యక్రమంలో బాగంగా నియోజకవర్గం ప్రజా పాలన ప్రోగ్రాం ప్రత్యేక అధికారి తో కలిసి కొత్తగూడ, జైత్వారం పులిమామిడి, దన్నారం. గ్రామాలలో జరిగిన దరకాస్తుల స్వీకరన కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్జీ దారులనుండి దరకాస్తులు స్వీకరించారు. బుదవారం నాటికి ఐదవరోజు ఈకార్యక్రమాలు జరిగాయని ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 16,669 దరకాస్తులు అందినట్లు ఎంపిడిఓ వెకటరాములు తెలిపారు.

**మర్పల్లిలో..**

**మర్పల్లి జనవరి 3 ప్రభాతవార్త :** ప్రభూత్వం అమలు చేయబోయే ఆరు సంక్షేమ గ్యారెంటీ పథకా ల కోసం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సీనియర్ నాయకులు రాములువాదవ్ అన్నారు బుధవారం నాడు మండలంలోని జంషట్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంగీ పథకారు ప్రజలకు చేరుతాయని ప్రజా సంక్షేమమె కాంగ్రేస్ ప్రభుత్వ లక్షమన్నారు.మండలంలోని ఘనాపూర్,గ్రామా ల్లో ప్రజా పాలన నిర్వహించారు నాయకులు సురేస్,చెంద్రన్న, నురియోదీన్,పసియోద్దిన్,పలువురు గ్రామ పెద్దలు అధికారులు మరోకారక్రమంలో సుబాస్‌యాదవ్, సంవారెడ్డి శేకర్, తదితరుల పాల్గోన్నారు.

**షాబాద్‌లో..**

**షాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం ఇస్తున్న గ్యారంటి పథకాలు అరు ్హలై నందరికి అందుతాయని, ఇదే ప్రజాపాలన ఉద్దేశ్యమని డీసీసీ ప్రధాన కార్యదరి ్శ కుమ్మరి చెన్నయ్య అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సంకేపల్లిగూడ గ్రామంలో ప్రజపల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పంచాయతీ కార్యదరి ్శ అరుణ, అంగన్‌వాడీ టీచర్ పద్మ, గ్రామస్థులు ఉన్నారు.

**కొందుర్గులో..**

**కొందుర్గు, జనవరి 3, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకం కోసం అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని టేకులపల్లి సర్పంచి వెలువర్తి పవిత్రారెడ్డి గ్రామస్తులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపీఓ లాలయ్య, వ్యవసాయాధికారి మధుసూదన్‌లు తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడ గ్రామంలో అర్జీలు తీసుకుంటున్న అధికారులు



దరఖాస్తులను స్వీకరిస్తున్న డీసీసీ ప్రధానకార్యదరి ్శ



నాంచేరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అభయహస్తంకు దరఖాస్తులు తీసుకుంటున్న నాంచేరి సర్పంచ్ కొత్తపల్లి సక్కుబాయి అమరేందర్ గౌడ్



రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న సర్పంచి, అధికారులు



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

## ప్రవేశ పరీక్ష గోడపత్రిక ఆవిష్కరణ

**యాచారం జనవరి3,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల,జూనియర్ కళాశాల శంషాబాద్ ప్రిన్సిపల్ కూకట్ల యాదయ్య నాయకత్వంలో ఉపాధ్యాయులందరూ పాల్గొని 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ....2023-2024 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేయడానికి అర్హులని ఎస్సీ,ఎస్టీ,బిసి జనరల్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు,ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష 11 ఫిబ్రవరి 2024న ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందని దరఖాస్తులను 6 జనవరి 2024వరకు ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉందని తెలిపారు.ఉపాధ్యాయులు సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలను ,ప్రభుత కార్యాలయాలను ,గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అన్ని చోట్ల గోడపత్రికలను అంటించి విస్తృత ప్రచారాన్ని కల్పించి అర్హులను అప్లై చేసుకునే విధంగా చేయాలని కోరారు.మీ సేవా లేదా ఏదైనా ఇంటర్నెట్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో,ప్రస్తుతం 4వతరగతి చదువుతున్న స్టడీ సర్టిఫికేట్ బోనఫైడ్ సర్టిఫికేట్,మొబైల్ నెంబర్ నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పట్టించుకోవాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్**

**యాచారం జనవరి3,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలోని సర్వే నెంబర్19 అసైన్‌మెంట్ ల్యాండ్‌లో కంకర మిషన్ వేయడానికి గత 4 సంవత్సరాలుగా మైనింగ్ వ్యాపారులు విశ్వప్రయత్నం చేస్తున్నారని.స్థానికులు ఎంత చెప్పిన వినకుండా జేసిబిలు తెప్పించి మిషన్ వేయడానికి ప్రయత్నం చేస్తే స్థానికులు అడ్డుకోవడంతో కేసులు పెటిస్తూ భయాబ్రాంతులకు గురి చేశారని బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్ పేర్కొన్నారు.బుధవారం మైనింగ్ వేయడానికి కంప్రెజర్ బండి, బండలను పగలకొడ్డానికి మెటీరియల్ లేబర్ ఉండడానికి షెడ్డూ వేయడం జరిగిందని అన్నారు.గతంలో రెండు సార్లు మైనింగ్ వ్యాపారి మీద యాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని అయిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. గతంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలను కలిసి వివరించడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించా రన్నారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కంకర మిషన్ ఏర్పాటును రద్దు చేయించాలని గ్రామస్తులు వేడుకున్నారు.

## అక్రమంగా ప్రభుత్వ భూమిలో ఈత చెట్ల పెంపకం

**షాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రభుత్వం భూమిలో అక్రమంగా పెంచుతున్న ఈత చెట్లు పెంపకాన్ని నిలిపివేయాలని చందన్‌వెళ్లి గ్రామస్థులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు షాబాద్ తహసీల్దార్ చిన్నప్పలనాయుడుకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ.... చందన్‌వెళ్లి రెవెన్యూ పరిధిలోని సరే ్వ నెం.190లో సుమారు రెండు ఎకరాల భూమిలో ప్రైవేట్ వ్యక్తులు ఈత చెట్లు పెంచుతున్నారని, వెంటనే అధికారులు వారిపై చర్యలు తీసుకుని ఈ అక్రమ పెంపకాన్ని నిలిపివేయాలన్నారు.గ్రామస్థులు చేవెళ్ల స్వామి, వేమారెడ్డి, ఆంజనే యులు, బాలకృష్ణ్ణయ్య, సత్తయ్య, రాంచెంద్రయ్య, జంగయ్య, వరప్రసాద్, రంగయ్య తదితరులు ఉన్నారు.

**పరిశీలించి చర్యలు తీసుకుంటాం తహసీల్దార్**

ప్రభుత్వ భూమిని చట్టవిరుద్దంగా ఎవరు ఆక్రమించిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈత చెట్లు పెంచుతున్న పొలాన్ని సర్వే చేసి, ప్రభుత్వ భూమి అని తేలితే వెంటనే సంబంధిత వ్యక్తులపై తీసుకుని భూమిని స్వాదీనం చేసుకుంటామన్నారు.



## సంకల్ప యాత్రకు పోలీసు రక్షణ కోరిన బీజేపి నాయకులు

**మర్పల్లి జనవరి 3ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న వికసిత్ భరత్ సంకల్ప యాత్ర మండలంలో వివిద గ్రామాల్లో నిర్వహిస్తున్న సమయంలో కొంత మంది అలరు ముకలు మద్యం మత్తులో వచ్చి అడ్డగిస్తున్నారని దానికి పోలీసు వారి సహకారం కావాలని బుదవారం నాడు మర్పల్లి ఎస్ఐని శ్రీధర్‌రెడ్డిని బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం,శ్రీమత్‌కుమార్ రఘుపతిరెడ్డి,శ్రీధర్‌రెడ్డిలు కోరారు. మండలంలో శాంతి భద్రత విషయంలో ప్రశాంత వాతావరణంగా కొనసాగుతున్నందున ఎస్ఐకి శాలువ కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్‌పిజి గ్యాస్ వినియోగ దారులవద్దకే వచ్చి కెవైసీ చేయాలి

**కందుకూరు, జనవరి 3, ప్రభాతవార్త:** ఎల్‌పిజి గ్యాస్ కెవైసి కార్యక్రమం ప్రజలకు కత్తిమీద సాములా మారింది. కెవైసి చేయించుకోవాలని వార్తలు వ్యాపించడంతో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు గ్యాస్ ఎజెన్సిలవద్దకు క్యూకడుతున్నారు. కెవైసి చేయించుకోవడంలో అలస్యమయితే ఏదో జరిగిపోతుందని అందోళన అవగాహన లేని ప్రజలు వేకువజామునుండే మారుమూల ప్రాంతాలనుండి రవాణా వాహనాలను అద్దెకు తీసుకుని జట్లు జట్లుగా తరలివెలుతున్నారు. తెల్లారే సరికే గ్యాస్ ఏజెన్సిలవద్ద బారులు తీరుతున్నారు. ఈ ఎల్‌పిజి గ్యాస్ కెవైసి దేనికోసం అన్న అలోచన ఎవ్వరికి తెలియక పోయినా పక్కింటి వారు చేయించుకున్నారన్నా అదుర్ధాతో ఎవరికివారు అందోళనతో పరుగులు పెడుతున్నారు. గ్యాస్ ఏజెన్సిల వద్దకు ప్రతిరోజు వందల సంఖ్యలో తరలి వస్తున్న ప్రజలకు సకాలంలో కెవైసి పనులు పూర్తిచేసి పంపించడానికి నిర్వాహకులు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయలేక పోవడంతో ఎల్‌పిజి వినియోగదారులు రోజుల తరబడి ఏజెన్సిలవద్దకు పరుగులు పెట్టక తప్పడంలేదు. కందుకూరు, మహేశ్వరం మండలాలకు సంబందించిన గ్రామాల వారికి ఇండియన్‌గ్యాస్ రుమాఏజెన్సి కార్యాలయం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నది. మారుమూల ప్రాంతాల ప్రజలకు మహేశ్వరం వెల్లి రావడానికి సరైన రవానా సౌకర్యాలు లేవు. ఎన్నో వ్యయప్రయాసలకు ఒర్చి అక్కడికి చేరుకునే ప్రజలకు అక్కడ కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడంతో గ్యాస్ ఏజెన్సి కేంద్రాలకు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్యాస్ వినియోగదారులు అవేద వ్యక్తం చేస్తున్నారు. కూలీ నాలీ చేసుకుని జీవనం సాగించే ప్రజలకు కేవైసీ కార్యక్రమం గుదిబండగా మారిందని దినసరికూలీ మానుకుని వ్యయప్రయాసలకు ఒర్చి వెలితే అక్కడ పని జరుగుతుందన్న గ్యారంటీ లేదని ఎల్‌పిజి గ్యాస్ వినియోగదారులు వాపోతున్నారు. ఈ గ్యాస్ మంజూరి పత్రాలు మహిళల పేరుపైన ఎక్కువగా ఉండడంతో మహిళలు కెవైసి చేయించుకోవడానికి నరకయాతన పడవలసి వస్తుందని వాపోతున్నారు. రుమా ఏజెన్సిం కేంద్రం వద్ద రద్ది పెరగడంతో అదనపు కౌంటర్‌లను ఏర్పాటు చేయకపోవడంతో రోజు గలాటా జరగడం గలాటా జరుగుతుందని ఉన్న ఒక్క కౌంటర్‌ను మూసి వేస్తు ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నారని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఏజెన్సిలు అదనపు కౌంటర్‌లను ఏర్పాటుచేయాలని కందుకూరు, మహేశ్వరం మండల కేంద్రాలలో వేరువేరుగా కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని ఎల్‌పిజి గ్యాస్ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వినియోగదారులపట్ల సానుకూలంగా వ్యవహరించాలని వినియోగదారులు కోరుతున్నారు.



రుమా ఏజెన్సివద్ద బుధవారం ఉదయం 7 గంటలకే కెవైసీ కోసం బారులు తీరిన ఎల్‌పిజి గ్యాస్ వినియోగదారులు




మాజీ మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## మాజీమంత్రిని కలిసిన రమేష్ గౌడ్,భాష

**యాచారం జనవరి3,ప్రభాతవార్త :** మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని యాచారం మండల బీఆర్ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్ గౌడ్,భాష మర్యాద పూర్వ కంగా కలిసి బోకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజాసమస్యలపై నిరంతరం పనిచేయాలని పార్టీ కోసం కష్టపడే నాయకులని పార్టీని మరింత బలోపేతం చేయాలని కారారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఆదిభట్ల జనవరి3,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి నూతన సం వత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ సీని యర్ నాయకుడు ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ నిరంజన్ రెడ్డి,చిలక మధుసూదన్ రెడ్డి,జడల రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైంపై అవగాహన పెంచుకోవాలి

**యాచారం జనవరి3,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్‌పైన అవగాహన పెంచుకోవాలని పలువురు అధికారులు పేర్కొన్నారు. బుధవారం యాచారం మండల పరిధి లోని చౌదర్‌పల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్య త, సైబర్ క్రైమ్‌పై కళాకారుల బృందం చే అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్‌పై అవగా హన కలిగి ఉండాలని సైబర్ నేరస్తుల మాటలను నమ్మి వారికి మన వివరాలు అం దిస్తే మనం మోసాలకు గురువుతామని ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకు అధికారులు, కళాకారుల బృందం,గ్రామస్థులు పాల్గొన్నారు.



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



ధరఖాస్తులను స్వీకరించిన మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి,పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, సర్పంచు వి.బాలమణి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఎంపిటిసి సాయిబాబు, మండల కోఆప్షన్ ముజీబ్,

## శామీర్‌పేట ప్రజాపాలనలో రసాభాస

### బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం..తోపులాట

**శామీర్‌పేట, జనవరి 3, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య రసాబాస జరిగి కొంత సేపు ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరువేరుగ ఉంటూ ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు గ్రామపంచాయతీలోకి వెళ్తూ ఉన్న సమయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆ పక్కనే ఉన్న శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్‌ను భుజం తట్టి నీ లగ్గం చేస్తామని ఆయన అనటం ఎంత వరకు సబబు అని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఈ విషయంలో వాగ్వివాదం జరిగి కొంత సేపు ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్‌రెడ్డి, సిబ్బంది చేరుకుని అక్కడ ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను



గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగిన దృశ్యం

సముదాయించి పక్కకు పంపించి సద్దుమణిగించారు. బుధవారం శామీర్‌పేట గ్రామపంచాయతీ వద్ద ప్రజాపాలన కార్యక్రమం గ్రామ సర్పంచు వి.బాలమణి ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి పాల్గొని ప్రజల నుంచి ప్రజాపాలనలో ఆరు గ్యారంటీ పథకాల కోసం ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ధరఖాస్తులు సమర్పించటానికి వచ్చిన వారితో సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయటానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబరు 28నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కొనసాగుతుందని, ధరఖాస్తులను ఈ నెల 6వ తేదీ వరకు స్వీకరించటం జరుగుతుందన్నారు. ఉచిత ధరఖాస్తులు కూడ ప్రజలకు అందుబాటులో పెడుతున్నట్లు తెలిపారు. అయితే శామీర్‌పేటలో 2,900ధరఖాస్తులు ముందస్తుగ పంపిణీ జరగటంతో 12కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలు ధరఖాస్తులు సమర్పించటానికి గ్రామ పంచాయతీ సర్పంచు వి.బాలమణి, పంచాయతీ కార్యదర్శి మౌనికలు ఏర్పాట్లు చేయటం జరిగింది. శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు మండల అధికారులు, సిబ్బంది ప్రజాపాలన సందర్భంగ ప్రజల నుంచి ధరఖాస్తులను కౌంటర్లలో స్వీకరించటాన్ని కొనసాగించారు. ధరఖాస్తుల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మరి కొన్ని కావాలని మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్ ఎంపిడిఓ జి.వాణిని కోరటం జరిగిందన్నారు. ధరఖాస్తులను మరిన్ని పంపిస్తామని చెప్పారని ఆయన తెలిపారు. ఆ తరువాత దీనిలో పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు గ్రామపంచాయతీ కార్యాలయంలోకి వెళుతున్న సమయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగి పరిస్థితి ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ నాయకులకు ప్రోటోకాల్ తెలియదని, అయినా ప్రజాపాలనకు సహకరించామని, బిఆర్ఎస్ నాయకులుగ ఉన్న తమపై బెదిరింపులకు దిగటం దారుణమని, భయపడేది లేదని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ స్పష్టం చేశారు. ఈ ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ సర్పంచు వి.బాలమణి, ఎంపిటిసి డి.సాయిబాబు, ఉపసర్పంచు నర్ల రమేశ్, శామీర్‌పేట మండల కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, పలువురు వార్డుసభ్యులు, ఎంపిటిసి సభ్యులు ఎస్.ఇందిర, మాజీ ఎంపిటిసి వి.సుదర్శన్, మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, మేడ్చల్ ఎబ్లాక్ అధ్యక్షులు జి.వేణు గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఎంసిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు వి.అశోక్, నవీన్‌రెడ్డి, యు.ఆనంద్, మరి కొందరు నాయకులు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండల బిఆర్ఎస్ నాయకులు దాసరి బాబు, వంగ నర్సింహ్మారెడ్డి, ఎం.రవి, వి.మురళి, బి.చందర్, పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి కాంగ్రెస్ తరపున అండగా ఉంటాం

### మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, జనవరి 3, ప్రభాతవార్త:** భాధిత కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ తరపున అండగా ఉంటామని మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన తెరువటి నారాయణ మృతిచెందడంతో భాధిత కుటుంబానికి ఎస్.నారాయన్‌రెడ్డి యువసేన సభ్యుల ద్వారా రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి యువసేన సభ్యులు తెరువటి నర్సిములు, ద్యావరి శివారెడ్డి, తలారి రాములు, తాడి అంజిలయ్య, చాపల వెంకటయ్య,మంగలి పాండు,సంగెం చంద్రప్ప తదితరులు మాట్లాడుతూ భాధిత కుటుంబాలకు ఎస్.నారాయన్‌రెడ్డి అండగా ఉండి వారిని ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు మానవత దృక్పతంతో ఎస్.నారాయన్‌రెడ్డి వారిని ఆదుకోవడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని శ్రీనివాస్, తాడి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు తరలివెళ్ళిన అయ్యప్ప భక్తులు

**కొడంగల్,జనవరి 3ప్రభాతవార్త** అయ్యప్ప మాలాధారణతో 41 రోజుల పాటు కఠోర దీక్షలు చేపట్టిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి దర్శనార్థం శబరిమలకు తరలివెళ్ళారు.బుధవారం కొడంగల్ పట్టణ శివారులోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో గురుస్వా ములు ఉమాపతిగౌడ్,టి.గోపాల్,బుక్క విజయ్‌కుమార్, బుక్క రాజుల అద్వర్యంలో అయ్యప్పస్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తిశ్రద్దలతో అయ్యప్పస్వామి కీర్తనలతో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు.



సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్



మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన బీసీ కమిషన్ సభ్యులు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పూడూరు మండల చెన్‌గోముల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన సావిత్రీ బాయిపూలే జయంతీలో పాల్గొన్న ఎంఈఓ,ఉపాధ్యాయులు తదితరులు

# సావిత్రీబాయిపూలే అందరికి ఆదర్శం

**షాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** మహిళల తేజోమూర్తి, భారత తొలి ఉపాధ్యాయురాలు, తొలి సామాజిక విప్లవకారిణి, కులవ్యవస్థకు చరమగీతం పాడిన సావిత్రిబాయి పూలను ఆదర్శంగా తీసుకోవాలని బీఎస్పీ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జీ బర్క కృష్ణ యాదవ్, షాబాద్ సర్పంచ్ తమ్మలి సుబ్రమణ్యేశ్వరీరవీందర్ అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండలంలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు వెంకటేష్, నాయకులు కర్రె శ్రీశైలం, శ్రీనివాస్, చందు, నర్సింలు, జంగయ్య ఉన్నారు.

**కొడంగల్ రూరల్‌లో..**

**కొడంగల్ రూరల్, జనవరి 3 (ప్రభాత వార్త):** భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో సావిత్రిబాయి చిత్రపటానికి బీసీ సంఘం నాయకులు వీ.భీమారాజ్, అంబేద్కర్ సంఘం నాయకులు రమేశ్‌బాబు విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు భూమిక, ఐశ్వర్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**తాండూర్‌లో..**

**తాండూరు, జనవరి 3, ప్రభాతవార్త :** మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను తాండూరులో ఘనంగా నిర్వహించారు. తాండూరులో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. తాండూరులో చదువుల తల్లి సావిత్రిబాయి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం తాండూరు పట్టణంలోని సాయిపూర్‌లో ప్రాథమిక పాఠశాలలో శుభప్రద్ పటేల్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు సర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు సంధ్యారెడ్డి, విద్యారాణి, మంజుశ్రీ, గంగా, నాయకులు పర్యాద రామకృష్ణ, వీరేశం, శ్రీశైలం, దావుస్, హారీష్, నరేష్, బాను, చందు, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పూడూరులో..**

**పూడూరు, జనవరి 3, ప్రభాతవార్త :** విజ్ఞానపు ఆశాజ్యోతీ సావిత్రాబాయిపూలే అని మండల విద్యాధికారి హరిశ్చంద్ర అన్నారు. సావిత్రీబాయిపూలే జయంతీ సందర్భంగా బుధవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయిపూలే చిత్రపతానికి పూలమాలలు వేసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మహిళా ప్రాముఖ్యత ఎంతో ఉందని, అలాంటి విద్యావంతురాలైన మహిళా ఉండడంవల్ల సమాజం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని వివరించారు. ప్రధానోపాధ్యాయులు స్వరూప, మధు, నారాయణ, ఖాజా, అనిత, నజీర్, యుటిఎస్ నాయకులు మహిపాల్, ఉపాధ్యాయుల హన్మంత్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీను, సిఆర్పీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పూడూరు మండల కేంద్రంలో జిల్లా బిజేపి ఉపాధ్యక్షుడు మల్లేషం సావిత్రీబాయిపూలే చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ పార్టీ నాయకులు సుభాన్, సత్యనారాయణ, శ్రీధర్, శేఖర్, అరుణ్. తదితరులు పాల్గొన్నారు.

**కందుకూరులో..**

**కందుకూరు, జనవరి 3, ప్రభాతవార్త:** సావిత్రిబాయి పూలే అశయాలు స్ఫూర్తగా బాలబాలికల, మహిళ సాధికారతకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని డిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండు నర్సింహ్మా పిలుపునిచ్చారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుదవారం మిరఖాన్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో జరిగాయి. దళిత బహుజన శ్రామిక యూనియన్, హూమన్‌రైట్స్‌క్లబ్, మరియు పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ అవేకింగ్ క్లబ్ లీడర్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్తానిక పాఠశాల ప్రధానోపాద్యాయులు టి చంద్రమోహన్‌రెడ్డి తో కలిసి అయన మాట్లాడారు. సావిత్రిబాయి పూలే అశయా లను స్పూర్తిగా తీసుకుని మహిళా సాధికారతకై ప్రతిఒక్కరు కృశిచేయాలని పిలువు నిచ్చారు. కొమ్ముతిరుపతి, చిర్రసాయిలు, జోగురమేష్, స్వప్న, ఉపాద్యాయులు కెయం శ్రీదర్, బి శ్రీనివాస్, హరిప్రసాద్, అనిల్, రాంచందర్, నరోత్తంరెడ్డి, సుచత, భాగ్యలక్ష్మి, మంగ, యదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడలో..**

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 03,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో బుదవారం సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. టీఎస్‌యుటిఎఫ్ నాయకులు వెంకటయ్య, శివారెడ్డి, హనుమంతు, శేఖర్‌గౌడ్, శివకుమార్‌పాల్గొన్నారు.

**సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివి**

**కీసర, జనవరి3, ప్రభాతవార్త:** సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివని పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌గౌడ్ అన్నారు. బుదవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా కీసరలోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జేపిఆర్ విట్టల్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, రాష్ట్ర భాద్యులు వెంకటేశ్వర్లు, వేదవతి, వెంక టేశం, చంద్రారెడ్డి, రవిచంద్ర, శేఖర్, ప్రవీణ్, జిల్లా భాద్యులు వెంకట్‌రెడ్డి, ర వీంద ర్‌రెడ్డి, శ్రీనివాస్, మండల భాద్యులు విజయ శ్రీ, బాల మణి, శశిరేఖ, స్వరాజ్య లక్ష్మి, సుధాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**చేవెళ్లలో..**

**చేవెళ్ల, జనవరి 3 ప్రభాతవార్త :** మహిళలకు విద్యాబుద్దులు నేర్పి వారిలో చైతన్యం కల్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయిపూలే అని, ఆమె ఆశయాలకనుగుణంగా విద్యార్థులు కృషిచేయాలని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి అన్నారు. సావిత్రిభాయిపూలే జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్లలోని సావిత్రిభాయిపూలే గురుకుల పాఠశాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులతో కలిసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నరసింహ, సీనియర్ ఉపాధ్యాయురాలు హేమలత, సంతోషి, సుమిత్ర, జగదీష్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్లలోని బాలికల పాఠశాలలో....**

చేవెళ్లలోని బాలికల పాఠశాలలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని బాలికల పాఠశాలలో గల సావిత్రిభాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యాక్షులు ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణప్రసాద్, జిల్లా కోశాధికారి యంజాల వినోద, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, షాబాద్ మండల అధ్యక్షుడు సిరిసాల సత్యనారాయణ, రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్‌లో..**

**కొడంగల్,జనవరి 3ప్రభాతవార్త** సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను కొడంగల్ పట్టణంలోని వీబీఆర్ ఇనిస్ట్యూట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు వడ్డే భీమరాజు, అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు రమేష్‌బాబు మాట్లాడుతు సావిత్రిభాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాద్యాయిని, రచయిత్రి అంటూ నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్యగా కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన రచయిత్రి అంటూ అమె సేవలను కొనియాడారు. విద్యార్దులు భూమిక, ఐశ్వర్య, స్వప్ప తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో..**

**ఇబ్రహీంపట్నం, జనవరి 3, ప్రభాతవార్త:** తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనుగుల మహేష్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 193వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు భర్తకి రాజు, కట్ట గణేష్, చింతకింది వీరేష్, నిట్టు మహేష్, గరిగే గణేష్, పరమేష్ తదితరులున్నారు.



మిరఖాన్‌పేట ఉన్నతపాఠశాలలో జరిగిన సావిత్రిబాయిపూలే జయంతివేడుకలు



సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కీసరలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు



సర్పంచ్ శైలజా ఆగిరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



సావిత్రిభాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ఇబ్రహీంపట్నం గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు




ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు



మిరఖాన్‌పేట ఉన్నతపాఠశాలలో జరిగిన సావిత్రిబాయిపూలే జయంతివేడుకలు

# ఆరు గ్యారెంటీలను వినియోగించుకోవాలి

**కీసర,జనవరి3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ప్రజా పాలనలో భాగంగా బుదవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 11,12వ వార్డుల్లోని వెంకటేశ్వర నగర్ బస్తీ,13వ వార్డులోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రజా పాలన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను ఎవరూ బయట కొనకూడదని ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని తెలిపారు. అర్హులైన లబ్దిదారులు మున్సిపాలిటీలో దరఖాస్తు పత్రాలను తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో అర్జీలు సమర్పించేందుకు మహాలక్ష్మి, రైతుభరోసా, గృహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు, ఇంటి అవసరాల కోసం కూడా వినతి పత్రాలను ఇవ్వాలని కోరారు. నాగారం మున్సిపాలిటీలోని వివిద వార్డులలో ఇప్పటివరకు ఐదు గ్యారెంటీలలో 7077 ధరఖాస్తులు రాగా, ఇతర దరఖాస్తులు 2083 రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కమీషనర్ రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అర్హులకు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు

**కొడంగల్,జనవరి 3ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన లబ్దిదారులకు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంగడిరైచూర్, సంగాయపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి హజరై మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు లబ్దిదారులకు అందరికి అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆరు గా ్యరెంటీల పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పింఛన్‌లు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, ఎకరాకు ఏడాదికి రూ.15వేలు రైతు భరోసా కింద ఇవ్వనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500 తదితర పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆరు గ్యారెంటీల పథకాలకు సంభందించి ప్రజల నుంచి ధరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ పాండు, వైస్ ఎంపీపీ రహిమత్‌కాన్, మాజీ జడ్పీటీసీ ఏన్గుల భాస్కర్, గ్రామసర్పంచ్ గోవిందు తదితరులు పాల్గొన్నారు

### పేద,బడుగు బలహీన వర్గాల లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు

**కీసర,జనవరి3,ప్రభాతవార్త:** పేద,బడుగు బలహీన వర్గాల లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కీసర, చీర్యాల గ్రామాలలో జరిగిన ప్రజా పాలనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాల లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ స్కీములు మంచి పథకాలన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అభయహస్తం పథకం ద్వారా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ తుంగ ధర్మేందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణయాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపాలనలో అభయహస్తం ధరఖాస్తులను అందజేయాలి

**ఘట్‌కేసర్, జనవరి 3, ప్రభాతవార్త:** ప్రజాపాలనలో కార్యక్రమంలో ఈనెల 6వ తేదీ వరకు ప్రజలు అభయహస్తం ధరఖాస్తులను అందజేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 2వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్‌లోని కమ్యూనిటీహాలులో బుధవారం ఆమె మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవిలతో కలిసి అభయహస్తం ధరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 5గ్యారెంటీలలో మహాలక్ష్మి, గృహాలక్ష్మి, చేయూత, ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా పథకాలకు సంబంధించి అర్హులైన వారు ధరఖాస్తులను అందజేస్తే అధికారులు విచారణ జరిపి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. 2, 3, 4, 6, 16 వార్డుల్లో ఏర్పాటు చేసిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను చైర్‌పర్సన్, కమీషనర్‌లు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులో బుధవారం మొత్తం 719 ధరఖాస్తులు అందాయని తెలిపారు. కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, వార్డు అధికారి సందీప్, ఆర్‌పీ కన్యాకుమారీ, ఆశావర్కర్ మేఘమాల, మాజీ వార్డుసభ్యురాలు విమల, నాయకులు ఎండి.సిరాజుద్దిన్, బొడిగె అంజనేయులుగౌడ్, సల్ల శివ, పందిరి శశికళ, బంగ్రాల ప్రేమలత, సలీం తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

**కీసరజనవరి3,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బుధవారం ప్రజా పాలనలో భాగంగా 1 నుండి 18 వార్డులలో ధరఖాస్తు పత్రాలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రభుత్వ హామీలను అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వానికి, పరిపాలనకు అధికారులు వారధిలాంటి వారని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అర్హులకు అందజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య, డిఈ చిరంజీవులు, మేనేజర్ వెంకటేషం, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపనబోలు స్వప్న హరిగౌడ్, గోగుల సరిత, మంగళపురి వెంకటేష్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, వరగంటి వెంకటేష్, ముప్పు శ్రీలత రామారావు, గురువెళ్లి వెంకటరమణ, పాండాల అనురాధ యాదగిరిగౌడ్, వసుపతి రమేష్‌గౌడ్, మోర మౌనిక, రామారం శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### అభయహస్తం ఆరు గ్యారంటీలకు అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలి

**నాంచేరి సర్పంచ్ కొత్తపల్లి సక్కుభాయి ఆమరేందర్.**

**చేవెళ్ల, జనవరి 3 ప్రభాతవార్త :** అభయహస్తంఆరు గ్యారంటీలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని చాంచేరి సర్పంచ్ కొత్తపల్లి సక్కుభాయి ఆమరేందర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహాలక్ష్మి పథకం క్రింద రూ.500లకే గ్యాస్ అందించడంతో పాటు రూ.2500 మహిళల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. రైతు భరోసా పథకంలో భాగంగా ఏడాదికి ఎకరానికి రూ.1500లు చెల్లించడం జరుగుతుందని, వ్యవసాయ కూలీలకు కూడా ఏటా రూ.12వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకూ దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధు, టీమ్ లీడర్, ఎంపివో విఠలేశ్వర్, ఏఈ జాని, మొయినోద్దిన్, పంచాయతీ కార్యదర్శి, శివకుమార్, ఎంఎల్‌హెచ్ పి.బాలకృష్ణ, వార్డు సభ్యులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.